
# జరుగుతున్న కథ

## ఆదూరి సావిత్రి

''బేబీ! దువ్వెనెక్కడుందే? అబ్బబ్బ! ఇది కొంప కాదురా నాయనా! ఎక్కడ పెట్టిన వస్తువు అక్కడ ఉండనే ఉండదు. ఈ క్షణంలో పెడితే మరుక్షణంలో మాయమయిపోతుంది. మరీ రాక్షసి పిల్లలయిపోతు



న్నారు.'' డ్రెస్సింగ్ టేబుల్ సొరుగులన్నీ లాగి చూస్తూ విసుగ్గా అన్నది ఇందిర.

''మమ్మీ! దువ్వెన నీ తల్లో గుచ్చుకున్నావ్. అక్కడ వెతికితే ఎలా కనపడుతుంది? తలమీద మాసుకో'' అన్నది బేబీ.

తలతిప్పి అద్దంలో చూసుకుంటే పాపిట వెనకాల వెక్కిరిస్తూ కనపడింది దువ్వెన. గిల్టీగా దాన్ని తీసి, మొహం గంభీరంగానే పెట్టుకుని జడ అల్లుకోసాగింది ఇందిర. ఒక్కోసారి ఇంతే! తనే ఎక్కడో పెట్టి వాళ్ళ మీద విసుక్కుంటుంది. తీరా చూస్తే ఆ వస్తువు తన తల్లోనో, ఒళ్ళోనో, చీరకట్టు దగ్గర నడుంమీదనో దర్శనమిస్తుంది!

''మమ్మీకి తొందరెక్కువ. ముందుగా మనని తిట్టి, ఆ తర వాతనే దేన్నయినా వెతకటం ప్రారంభిస్తుంది.'' పెన్సిల్‌తో డ్రాయింగ్ వేస్తూ వ్యాఖ్యానించాడు బాబు.

''నోర్మూసుకోండి.'' అంటూ వాళ్ళని కసి రిందామె.

''మేడమ్, మెజర్‌మెంట్స్ తీసుకోవాలి.'' మున్సి పాలిటీ అతను టేపు విడదీస్తూ అడిగాడు.

''తీసుకోండి. బాబూ! నువ్విటేపు కూర్చో.'' అన్నది ఇందిర.

వాళ్ళు వంటగదిలోనుంచి దొడ్లోకి వెళ్ళిన అదును చూసి ఇందిర దగ్గరగా వచ్చి, గొంతు తగ్గించి,

ఆర్.ఐ. పేరు రఘునాథరావు. కొత్తగా జాయినయ్యాడు. ఆరోగ్యకరమైన భావాలు అతనిలో ఇంకా చావలేదు.

''మమ్మీ, అతను హర్టయినట్లున్నాడు?'' అన్నాడు

''అమ్మా! వాళ్ళు రెంట్ గురించి అడుగుతారు. నూటపాతిక ఇస్తున్నామని చెప్పండి.'' అన్నాడు హౌస్ ఓనర్.

వాళ్ళు కొలతలు తీసుకుని తిరిగొచ్చాక ''రెంట్ ఎంతిస్తున్నారు?'' అన్నాడు ఆర్.ఐ. ఇందిర నుద్దేశిస్తూ.

తామీ ఇంటికి మూడువందల రూపాయలు అద్దె చెల్లిస్తున్నారు. మరీ ఘోరంగా నూటపాతిక అని చెప్పాలంటే ఏదోగా ఉంది ఇందిరకి.

''నాకు తెలీదు, మావారెంతిస్తున్నారో'' అన్నదామె.


''మీకు తెలీకుండా ఎలా ఉంటుంది? ఈ రోజుల్లో ఆడవాళ్ళు తమ ఇంటికి అద్దె ఎంతో కూడా తెలీనంత అమాయకంగా ఉన్నారంటే నన్ను నమ్మమంటారా?'' అన్నాడు ఆరై.

''నమ్మకండి, మిమ్మల్ని నమ్మమని నేను చెప్ప లేదుగా.''

''ఇలాంటి విషయాల్లో మగాళ్ళ పెత్తనం కన్నా ఆడవాళ్ళ పెత్తనమే ఎక్కువ వుంటుంది.''

''ఆహా! అలాగా! మీ ఇంట్లో అంతే కాబోలు! మా ఇంట్లో మాత్రం అన్ని విషయాల్లోనూ మగాళ్ళ పెత్తనమే.''

ఆమె వ్యంగ్యానికతని మొహం ఎర్ర బడింది. మౌనంగా తల వంచుకుని ఏదో రాసుకుని ముభావంగా పక్కపోర్షన్ వేపు నడిచాడు. అతను మున్సిపాలిటీ




బాబు.

"అయితే నన్నేం చెయ్యమంటావు? అద్దె కరెక్టుగా చెపితే ఓనర్ ఊరుకోడు. మరీ తక్కువగా చెపితే అన్నాచురల్‌గా ఉంటుందని అలా చెప్పాను. అర్థం చేసుకోకుండా అతను సాగదీస్తుంటే విసుగొచ్చిందినాకు. కరవమంటే కప్పకు కోపం... విడ వమంటే పాముకు కోపం.

ఈ గొడవలు నీకెందుకుగ్గానీ, స్నానం చేద్దుగాని రా! మళ్ళీ వాటర్ బందయిపోతుంది." టవల్ తీసి బాబు కందిస్తూ అన్నది ఇందిర.

"రెంటెంత?" అన్నాడు రఘునాథరావు.

"నూటయాభై" అన్నది సువర్చల.

"నూట యాభై?!"

"ఔను.!"

"ఈ ఇల్లు మెయిన్ బజార్లో ఉంది. అన్ని హంగులతో ఆడంబరంగా ఉంది. దీన్ని నూటయాభై రూపాయలకు అద్దెకిచ్చారా మీకు? చదువుకున్నవారు, మీరుకూడా ఇంత అసహజంగా మాట్లాడితే ఎలా? నిజంగా ఎంతిస్తున్నారో చెప్పండీ ప్లీజ్!"

"నిజంగా అంతే ఇస్తున్నాం" అన్నది సువర్చల ఖచ్చితంగా.

'ఛ! వీళ్ళు మారరు. ఎంతసేపటికీ హౌస్ ఓనర్‌కి సేవ్ చేద్దామని చూస్తారే తప్ప ప్రభుత్వంపట్ల తమ బాధ్యతను గుర్తించరు. వీళ్ళిలా అబద్ధాలు చెప్పి గవర్నమెంటుకు ద్రోహం చేస్తున్నారు. ఆసంగతి తెలుసా వీళ్ళకి?' రఘునాథరావుకి చెప్పలేనంత అసహనంగా ఉంది... అణుచుకుంటున్నాడు బలవంతంగా...

"ఈ పోర్షన్‌లో వాళ్ళు ఊరెళ్ళారు" అన్నాడు హౌస్ ఓనర్ సుబ్బారావు.

"వీళ్ళెంతిస్తున్నారు?"

"వంద"

"వ్వాట్!" ఆశ్చర్యంగా... ఆ తరువాత కోపంగా చూశాడు రఘునాథరావు.

"అడుగో! ఈ పోర్షన్‌లో ఉండే ఆయన ఊరునుంచి వస్తున్నాడు. ఆయన్నే అడగండి."

"ఏమిటి? ఏంకావాలి?" సూట్‌కేస్ కింద పెట్టి తాళం తీస్తూ అడిగాడు ఆ పోర్షన్‌లో అద్దెకున్న వ్యక్తి.

"రెంట్ ఎంత పే చేస్తున్నారు?" అన్నాడు రఘునాథరావు.

"హండ్రెడ్"



# అసహ్యాకరమైన ఎలుకలు, బల్లులు, బొద్దింకలు వంటివాటిని హతమార్చండి...

వాడండి: విషరహితమైన

# బింగో®

పెస్ట్-ఓ-టాక్




అంతర్జాతీయంగా ప్రయోగనిరూపితమైనది. తప్పక పని చేసేది. ఎలుకలు, ఎలుక జాతి ప్రాణులు బల్లులు, బొద్దింకలు, ఈగలు వంటి వాటిని అతుక్కునేలా చేసి వాటిని ఎంతో బాగా హతమారుస్తుంది. బింగో పెస్ట్-ఓ-టాక్ సరసమైన ధరలో లభిస్తుంది. వాడడం కూడా సులభం,

Distributors.1. ROYAL AGRO AGENCIES, Opp: Shanti Theatre, Gandhi Nagar, Vijayawada-3, Phone: 64288. /2. BHASKER AGENCIES, Putli Bowli, Hyderabad-1 Phone : 46912, 46398

Manufactured by: Rambo Chemical Industries Pvt. Ltd. Mkt by: SPAN MARKETING CO. Sanjay Bldg., No. 5B, Unit No. 159, 1st Floor, Behind Mittal Industrial Estate, Saki Naka, Andheri (E). Bombay-400 059. Tel: 6362137

''సేమ్ పోర్షన్‌లో ఉన్న మీ పక్కవాళ్ళు వన్‌ఫిఫ్టీ పే చేస్తున్నార్ట?''

''అఫ్‌కోర్స్! వాళ్ళు కొత్తగా చేరారు. మేము ఎప్పట్నుంచో ఉంటున్నాము. మాకు పెంచలేదు. పాత వాళ్ళు వెళ్ళిపోయాక అందులో కొత్తవాళ్ళు చేరేటప్పుడు ఆమాత్రం పెంచటంలో వింత ఏముంది? రేపు మేం ఖాళీచేస్తే దీన్నీ వన్‌ఫిఫ్టీకే ఇస్తారు.''

''ఏసీ! మీరెందులో పనిచేస్తున్నారు?''

''తాలూకాఫీస్‌లో.''

''మనలాంటి వాళ్ళం ఇలా అద్దెను ఇంతచేటు తగ్గించి చెపితే, ప్రభుత్వానికి చేరాల్సిన పన్ను సక్రమంగా ఎలా చేరుతుంది? మనను పాలించే ప్రభుత్వంకన్నా మనను పీడించే ఓనర్లే ఎక్కువా? వీళ్ళిలా తప్పుడు లెక్కలు చెప్పించి, రెంటెడ్ వాల్యూషన్ సక్రమంగా జరక్కుండా చేసి ప్రభుత్వానికి వేలకి వేలు పన్నులు ఎగ్గొడుతున్నారు. ఈ సుబ్బారావుగార్కి మెయిన్ బజార్లో బ్రహ్మాండమయిన బిల్డింగ్‌లు మూడున్నాయి. బజార్లో రకరకాల షాపులున్నాయి. ఒక్కో బిల్డింగ్‌మీద కనీసం మూడువేలు అద్దె వస్తుంది. కానీ, ఆరేడు వందలకన్నా ఎక్కువ రాదు అని మీలాంటి అద్దెకున్న వాళ్ళ చేతనే చెప్పిస్తాడు. మా అంతటమేం కాలిక్యులేట్ చేసి పన్ను వేసినా, మీరిలా చెపుతుంటే మేం సరిగ్గా వెయ్యలేం గదా!

వీళ్ళింత ఘోరంగా ప్రభుత్వాన్ని మోసగిస్తుంటే, ఒక ప్రభుత్వోద్యోగి అయిఉండి కూడా మీరు వాళ్ళకి సపోర్ట్‌గా మాట్లాడ్డం ఏం న్యాయం?

ఎందుకీ సానుభూతి? వాళ్ళకు సంపాదన తక్కువనా? ఆస్తులు తక్కువనా?


''ప్రకృతి దయాదాక్షిణ్యాలమీద ఆధారపడి, చెమటోడ్చి పండిస్తే, సరైన మార్కెటింగ్ సౌకర్యాలు, గిడ్డంగి వసతులు లేక మధ్య దళారీల దోపిడీకి గురి అవుతూ కష్టానికీ, సంపాదనకీ ఏమాత్రం పొత్తు కుదరక, ప్రకృతి వైపరీత్యాల మధ్య నలిగిపోయే వ్యవసాయదారుడు కాడితను మనం ఇంతగా సానుభూతి చూపటానికి...'' ఆవేశంగా అంటున్నాడు రఘునాధరావు.

తన మాటలకు ఏమాత్రం రియాక్టవకుండా 'ఇహ ఈ స్పీచ్ ఆపేసి తమరు బయటకెడతారా?' అనే అర్థం వచ్చేలా బిహేవ్ చేస్తున్న ఆ తాలూకాఫీస్ ఎంప్లాయిని నిస్పృహగా చూశాడు రఘునాధరావు.

''మీరు కొంచం జాగ్రత్తగా మాట్లాడండి ఆరై గారూ. మామీద మీకెంత కడుపుమంట ఉన్నా, ఇలా సభ్యత మరచి ఆరోపణలు చెయ్యటం తగదు. తరవాత నేనొచ్చి కమిషనర్ గార్ని కలుసుకుంటాను. మీరు మీపని త్వరగా కానిచ్చుకోండి.'' రోషంగా అన్నాడు సుబ్బారావు.

'ఛ! మామూలువాళ్ళా అంతే, ఎంప్లాయిస్ అంతే! ఒక్కళ్ళంటే ఒక్కళ్ళు కోపరేట్ చెయ్యరు. ప్రభుత్వం సొమ్ము తింటూనే ప్రభుత్వానికి ద్రోహం చెయ్యటంలో అందరూ కుమ్మక్కయిపోతారు...'

అసలు పన్నులు అన్నిరకాల టాక్సులూ సక్రమంగా వసూలయితే లోటుబడ్జెట్ ఉండనే ఉండదు.




అంతా ప్రభుత్వాన్ని విమర్శించేవారే గాని తమవంతు బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తున్నామా అని ఆత్మవిమర్శ చేసుకునేవాళ్ళే కరువయిపోతున్నారు...' ఏదో సాధించాలనే ఉద్రేకం రఘునాధరావుని నిలవనివ్వటం లేదు. తన కళ్ళెదురుగా జరుగుతున్న ఈ చిన్న విషయానికి సంబంధించిన 'దగా'ను ఎలా అరికట్టాలో అతనికర్థం కావటంల్లేదు. ఎలాఅయినా అరికట్టాలనే కోరిక అతన్ని నిలవనివ్వటంలేదు. 'సాయంత్రం ఓసారి కమీషనర్ గారితో పర్సనల్‌గా చర్చించాలి.' అనుకున్నాడతను.

* * * * *

''మన హౌస్ ఓనర్ మీకోసం పదిసార్లు తిరిగి వెళ్ళాడు.'' అన్నది రఘునాధరావు భార్య రమాదేవి.

''దేనికి?'' అన్నాడు రఘునాధరావు.

''ఇంటిపన్నులేస్తున్నారట గదా?''

''ఐతే?''

''మీరు అద్దె ఎంత ఇస్తున్నట్లుగా చూపిస్తున్నారు?''

''మనం మూడువందలయాభై ఇస్తున్నాం. మన పక్క పోర్షన్ ఆయన కూడా అంతే. కింద పోర్షన్‌లు రెండూ ఒక్కోటీ అయిదువందలు. మన బిల్డింగ్‌లో ఎవరెవరు ఎంత పే చేస్తున్నారో నాకు తెలుసుగదా...''

''వాళ్ళ సంగతలా ఉంచండి. మీరెంతిస్తున్నామని చెపుతున్నారు?''


''మూడువందలయాభై.''

''అలా చెప్పకండి. నూటయాభై ఇస్తున్నామని చెప్పండి కరెంటుతో సహా. హౌస్ ఓనర్ ఈ విషయం చెప్పటానికే వచ్చాడు.''

## ఉరితీయబడుతున్న వర్ణమాల

ఓ సోలెడు అక్షరాలు
రాజ్యాంగం సాక్షిగా
మీ జోలెలో భిక్ష వేస్తారు-
పొదుపుగా వాడుకోండి
కలాల నాలుకల మీద ప్రశ్నార్థకాలు పుట్టించకండి-
సమాధానాలు సచివాలయాల్లో
రహస్యంగా పాతివేయబడతాయి-
ప్రసవించబోతున్న తల్లులారా
ఆగండి-
ప్రభుత్వ అనుమతి కావాలి
పుట్టిన పసికందుకు
స్తనం అందివ్వాలనుకుంటున్నారా
మండలాధికారికి అర్జీ పంపండి
గాలిపీల్చాల్సిన అవసరం ఉందా
మూడు శ్వాసలు మాత్రం పీల్చండి
అదీ పచ్చకార్డుంటేనే సుమా-
మీ ఆవిడతో పడక సుఖం పొందాలనుందా
పర్మిషన్ తెచ్చుకోండి
ఖద్దరుతోనో ఖాకీతోనో ఎటెస్ట్ చేయించండి-
పిచ్చి పావురమా
ఆకాశంలోకి ఎగరదలిచావా
తానాలో సంతకం పెట్టిపో-
కలంపట్టిన గులాబీపూవా-అసెంబ్లీ వాకిట విరియకు
లాకప్‌లో మరణిస్తావ్=
ఇక్కడ చావూ పుట్టుకా ఏదీ నీ స్వతం కాదు
నువు చూసే దృశ్యం నువు పీల్చే గాలి
నువు కూర్చే పదమూ అన్నింటి మీదా రాజముద్ర
ఉండాలి-
ఇక్కడ బలపాలు పెన్సిళ్ళు పెన్నులు అన్నీ రద్దే-
ఇసుక పలకల మీద ఓనమాలు దిద్దారా
వేళ్ళు నరికేయబడతాయి-
మీ అక్షరాభ్యాసాలు
భవిష్యత్కవితా చిత్రపటాలు కావని హామీ ఇవ్వండి

— ప్రసేన్ & సీతారామారావు



"నేనలా ఛస్తే చెప్పను."
"చెప్పకపోతే వెంటనే కొంప ఖాళీ చేయిస్తాడు."
"ఇది కాకపోతే ఇంకోటి. అంతేగానీ నేనిలాంటి అవినీతి పనులు చెయ్యను."
"చూడండీ! ఇప్పటికే మీ ప్రతాపం ఊరంతా తెలిసిపోయింది. 'ఇప్పుడొచ్చిన మున్సిపాలిటీ ఆర్రై ఉట్టి కొరివి వచ్చినాడు. కొంప అద్దెకిస్తే ఆ కొంపనే తగలెడతాడు అలివికాని పన్నులేయించి. అందుకని ఎవరూ ఇల్లు అద్దెకివ్వకూడదు.' అని ఊళ్ళోఉన్న ఇళ్ళ యజమానులంతా ఒక తీర్మానానికొచ్చార్ట. ఈ ఇల్లు ఖాళీ చేశామంటే మనమిహ చెట్టుకింద ఉండాల్సిందే. నిజాయితీ నిజాయితీ అంటూ మీరెళ్ళి 'ఈ బిల్డింగుకు పదిహేడొందలు అద్దెలొస్తున్నాయి అనిచెప్పి అందుకనుగుణంగా పన్ను వేయిస్తే... ఏదోసాకుతో వెంటనే మన సామాను రోడ్డుమీదికి గిరాటేస్తాడు, ఓనరు... ఆదర్శాల గుర్రంమీద నుంచి కాలు నేలమీదికి మోపండి. లేకుంటే పసిపిల్లలతో సహా బజార్న పడాలిసొస్తుంది...' అంటూ గంటసేపు అతనికి బ్రెయిన్ వాష్ చేసింది రమాదేవి.

తను హౌస్‌రెంట్ నూటయాభై రూపాయలే పే చేస్తున్నట్లుగా అందరితోపాటు చెప్పిన రఘునాథరావు తల భూమిలోకి వంగిపోయింది...

'నిజాయితీ అనేది ఒక జ్యోతి లాంటిది. అదెప్పుడూ హోరుగాలిలో రెపరెపలాడుతూనే ఉంటుంది. తనలాంటి ఎందరి అరచేతులో అడ్డు పెడితేగాని అది ఆరిపోకుండా నిలవదు. కానీ... అలా జరుగుతుందా? తనలాగే అందరూ చేతులు వెనక్కి తీసుకుంటే మరి ఆ జ్యోతి నిలిచేదెలా?'' కొన్నాళ్ళు మాత్రమే ఈ ప్రశ్న రఘునాథరావులో అలజడిని కలిగించగలిగింది. ఆ తరువాత అది తన ప్రభావాన్ని పూర్తిగా కోల్పోయింది!

●


## నూతన యవ్వనం పొందండి

సంతానవంతులుకండి!



చర్మ వ్యాధుల నుండి విముక్తులుకండి!

దురభ్యాసముల వలన కలిగిన నరముల బలహీనత, దాంపత్య సుఖము లేక పోవుట, ఉబ్బసము, మేహ మచ్చలు, మొదలగు సమస్త దీర్ఘ వ్యాధులకు అద్భుత ఆయుర్వేద చికిత్స! పోస్టు ద్వారా చికిత్స కలదు.

క్యాంపులు:* ప్రతి ఆదివారం భీమవరం-షణ్ముఖ లాడ్జిలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6-30 గంటల వరకు.
* ప్రతి నెల 1 మరియు 16 తేదీలలో రాజమండ్రి-హోటల్ అశోకాలో కోటగుమ్మం దగ్గర మధ్యాహ్నం 12 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు.

డా డి. మార్కండేయులు
ఆయుర్వేదభిషక్, సెక్స్ & స్కిన్ స్పెషలిస్ట్
పార్కురోడ్, గుడివాడ - 521 301
ఫోన్స్ : ఆఫీసు : 522 నివాసం : 540



## ఉదయాద్రి నగర్
ఉదయనగర్

కాలనీలో మెంబర్లుగా చేరండి!

సుందర సుమధుర సాగర తీరములో ఉదయాద్రి నగర్ విశాఖ విజయనగర జాతీయ రహదారిలో మధురవాడ సమీపాన ఉదయ్ నగర్ కాలనీ ఏర్పాట్లు చేయుచున్నాం.
కేవలం రూ॥ 250/- లతో మీరు ఒక స్వంత ప్లాటుదారు అవ్వండి.
మా సంస్థలో ముందుగా రూ॥ 500 చెల్లించి మెంబరుషిప్ పొందవలెను.
తదుపరి ప్రతీ నెల రూ॥ 250 చొ॥న 36 మాసాలు కడితే చాలు.
ప్రతీ నెల డ్రా వుంటుంది. డ్రాగెలు పొందినవారు తదుపరి వాయిదాలు చెల్లించనవసరంలేదు. ముందుగా పూర్తిసొమ్ము చెల్లించినవారికి 10% డిస్కౌంటు కలదు.
పూర్తి వివరములకు:



ఉదయభాను ఎంటర్‌ప్రైజెస్ (రిజిష్టర్డ్)
13-28-8 మహారాణిపేట, KGH UP రోడ్,
ప్రహ్లాదప్రార్థనమందిరంపక్క, విశాఖపట్నం-2.